11.3.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 10, విడిప్రతి: రు. 2.00 లు

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

లేటెస్ట్ సూటింగులు, షర్టింగులు

జెంట్స్ రెడిమేడ్స్‌కు Ph: 25420

విమల్ జంక్షన్

కాపువీధి - నెల్లూరు

ఇటు ముఖ్యమంత్రి, అటు ప్రత్యర్థులూ పంతాలకు పోయి పార్టీని పాడు చేస్తున్నారు!

# కోరి కొరివితో చెలగాటం!

కొర్రిగా కష్టపడితే తివిరి ఇసుమున తైలం తీయడం సాధ్యమౌతుందేమో కాని, కాంగ్రెస్ నాయకుల బుద్ధి మార్చడం మాత్రం ఆ బ్రహ్మ దేముడి తరం కూడా కాదని రుజువౌతున్నది. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి చూస్తుంటే, ఎన్నికలు ఏడు నెలల్లో పెట్టుకొని ఒక్కొక్క నాయకుడు చేస్తున్న పనులు, మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే, ఏంటుంటే అధికారాన్ని పళ్లెంలో పెట్టి పరాయి పార్టీలకు అప్పచెప్పడమే కాంగ్రెస్ ఉద్దేశ్యమా అన్పిస్తూంది.

ఈ చివరి దశలో నాయకత్వం మార్పు అసాధ్యమని, ఆత్మహత్యా సదృశమని తెలిసినా ఒక వర్గం వారు అందుకోసం పలవరిస్తున్నారు; అందరినీ కలుపుక పోయి సమష్టిగా పని చేయకుంటె 1983 నాటి చరిత్ర పునరావృత్తమై అధికార పీఠం తన చేతుల మీదుగానే ఎన్టీఆర్‌కో, మరొకరికో అప్ప చెప్ప వలసిన దౌర్భాగ్యం దాపురిస్తుందని




అర్థమౌతున్నా ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి తన పెడసరపు వైఖరి మార్చుకోవటం లేదు. దొందూ దొందుగానే వుంది పరిస్థితి.

రోజులు గడిచే కొద్దీ పార్టీలో విజయభాస్కర రెడ్డి ఒంటరి వారై పోతున్నారు. ఆయన చేతలు, మాటలు ఆయన్ను అందరి నుంచి దూరం చేసేస్తున్నాయి. వెంగళ రావు నిర్ణయమే అందుకు తార్కాణం. రిటైరై, ఇంటి పట్టున కృష్ణా రామా అనుకుంటుండిన ఆ వృద్ధ నాయకుడు గోచి బిగించి, పంచె పైకెగ్గట్టి బరిలో తేల్చుకుందాం రా అన్నట్లు ఎగిరెగిరి పడుతున్నారు. ఆయన పంతం, ఆగ్రహం ఖమ్మం వరకే పరిమితమైతే ఫర్వాలేదు; కాని రాష్ట్రమంతా దున్నేయడానికి కత్రుకు పదును పెడుతున్నారు జలగం వారు. ఇంకొక ప్రక్క డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి కారాలు మిరియాలు నూరుతున్నారు. ముఖ్యమంత్రి వ్యతిరేకులందరికీ వైఎస్ ఇల్లు విడిది గృహంగా వుంది. ఎప్పుడే అవకాశం దొరుకుతుందా కాళ్లు పట్టి క్రిందకు లాగేద్దామా అన్నట్లు ఎదురు చూస్తున్నారు వారు. కడప, కర్నూలు, అనంతపురం, తూర్పు గోదావరి, కృష్ణ, ఒంగోలు తదితర జిల్లాల ఎమ్మెల్యేలలో కొందరు, జలగం అనుచరులు వైఎస్ వెనుక చేరుతున్నారు.

కొరవ 7 పేజీలో



సింహపురీయుల సేవలో పునీతులం!

ఆదరించిన వారందరికీ అభివందనం!!

తల్లికామాక్షి
ఆశీర్వచనంతో
పదమూడేళ్ళుగా
నెల్లూరీయుల
సుందర భవన
నిర్మాణాలకు
అతి తక్కువ ధరకు
స్వచ్ఛమైన
స్టీలు, సిమెంట్
అందజేసి
మా వంతు
కృషి చేశాం
ఇక ముందు కూడా
మీ సేవ చేయగలమని
ఈ 14 వ
పుట్టిన రోజునాడు
సవినయంగా
మనవి చేస్తున్నాం!

మార్చి 12 మాకు పుట్టిన రోజు

కామాక్షి స్టీల్స్

ఫోన్స్: 25575, 27687 రెసి;
25727 (KRK), 25309 (GRR)

హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు: జి.సి., జి.పి., బి.పి. తార్ స్టీల్స్, ఆంగిల్ అయిరన్, ఛానల్స్, ఫ్లాట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి.

భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు సిమెంట్ అందుబాటైన ధరకు సప్లయి చేయుట మా ప్రత్యేకత

నెల్లూరు జిల్లా డంప్ స్టాకిస్టులు: కేశోరామ్, అజంతా సిమెంట్ (బిర్లా తయారీ)

# నెల్లూరు ముచ్చట్లు

విలక్షకుడు

## విజయమహల్ బ్రిడ్జికి రాజకీయ దుర్వాసన

పాత స్టేషన్, అత్మకూరు బస్టాండు రైల్వే అండర్ బ్రిడ్జిలు రెండూ త్రైనేజి నీళ్ల కంపుతో నెల్లూరీయులను ఏడ్పిస్తుంటే, విజయమహల్ బాక్స్‌టైప్ బ్రిడ్జి రాజకీయ దుర్వాసనను పులుముకొని మరింత గబ్బుగా తయారైంది. సిపిఎం ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం కోసం నిరవధిక ధర్నా జరుగుతూనే వుంది. తన నియోజక వర్గ నిధుల నుంచి 10 లక్షలిచ్చి, బ్రిడ్జి మంజూరుకు కారకుడైన ఎమ్మెల్యే శ్రీ జెకెరెడ్డి అనవసరంగా నిందల పాలౌతున్నారు. వీరిద్దరి మధ్య పత్రికా ప్రకటనల యుద్ధం జరుగుతూంది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి స్వయంగా జోక్యం చేసుకొని రైల్వే ఉన్నతాధికార్లతో మాట్లాడి, బ్రిడ్జి కట్టిరి తీరుతామని రూఢి పరచినా జనంలో నమ్మకం కల్గటం లేదు. బాలాజీ నగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ రేపో మాపో రైళ్లు నిలిపేస్తామని ప్రకటించింది. ఇతర మహిళా సంఘాల వారు 10 తేది టౌన్‌లో రాస్తారోకో జరిపారు. కొండాయపాళెం గేటు దగ్గర మాగుంట సుబ్బరామ రెడ్డి గారి ప్రైవేటు అండర్ బ్రిడ్జి నిర్మాణం మొదలై పోయి నందు వల్ల, ఒకే ట్రాక్ పై ఒకే సమయంలో రెండు నిర్మాణాలు వీలు కావన్నది రైల్వే వారి ఉద్దేశ్యంగా వున్నట్లుంది. కాని విజయమహల్ బ్రిడ్జికి టెండర్లు పిల్చామని, గడ్డర్లు తోలామని వారు చెప్తున్నారు. ఆ మాటలకు విశ్వసనీయత లేక పోవడం


PHONE: 27783

MODERN SCHOOL

SARASWATHI NAGAR, NELLORE - 2.

We at Modern school consider versatility of the students most vital

BE IT EDUCATION

BE IT ART

BE IT CULTURE

Our students stand out in all yet we do not say we are the best But we only do our best

ADMISSIONS COMMENCED




దురదృష్టకరం.

## దేశం ఎన్నికల కమిటీ- నాయకులకు పరాభవం!

రానున్న శాసన సభ ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడానికి సర్వశక్తులు చేర్పించి కార్యకర్తల సంఖ్య పెంచడానికి అభ్యర్థుల సూచన ఇవ్వడానికి ఎన్టీఆర్ నియమించిన జిల్లా కమిటీ వివాదంలో పడింది. సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, పాయుకృష్ణ యాచేంద్ర, వేనాటి మునిరెడ్డి, తాళ్ల నాగేశ్వర రావు, నేదూరు విజయమోహన్ రెడ్డి, చేగూరి బాబూ రావు, డాక్టర్ ఎ. పెంచలయ్య, డాక్టర్ నాగభూషణమ్మ, తాళ్లపాక రమేష్ రెడ్డి, వై.టి. నాయుడు, బల్లి దుర్గాప్రసాద్, గౌస్‌మొహిద్దీన్, పి. నాగమ్మ ఇందులో సభ్యులు. జిల్లాలో పార్టీకి పెద్ద తలకాయల నదగిన తేగా నారసింహా రెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిలను కమిటీలో వేయకుండా అవమానించ డంలోని అంతర్యం బయట పడడం లేదు. సవివరంగా పై వారం చర్చించుకుందాం.

## డైకస్ మార్కెట్‌కు రెండు కోట్ల నిధులు

డైకస్ రోడ్డులోని చేపల మార్కెట్‌ను ఆధునీకరించడానికి రెండు కోట్లు ఖర్చు కాగల ఒక పథకాన్ని ఎమ్మెల్యే శ్రీ జె.కె. రెడ్డి సాధించుకొని వచ్చారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ పథకం క్రింద దీన్ని మంజూరు చేసింది. ఈ పథకం ప్రకారం కొత్త భవనాలు, జంతువుల కోతకు ఆధునిక యంత్రాలు, వ్యర్థ పదార్థాల విసర్జనకు నవీన పరికరాలు, వాటిని మేతగా మార్చేందుకు ఫ్యాక్టరీ తదితర సౌకర్యాలన్నీ అమరుతాయి. జెకె రెడ్డి ఢిల్లీ స్థాయిలో ప్రయత్నించి తెచ్చిన మంచి కార్యక్రమం ఇది.

## పెన్నార్ అక్వా

పెన్నార్ అక్వా ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ పేరుతో, నార్తురాజుపాళెం దగ్గర కట్టనున్న ఒక ఆధునిక రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్‌కు ఎమ్మెల్యే శ్రీ జె.కె. రెడ్డి 27 తేది శంకుస్థాపన చేశారు. ఐదు కోట్ల పెట్టుబడితో నిర్మితమౌ తున్నదిది. రొయ్య పిల్లల పొదరి, కబ్బర్ కూడా ప్రారంభిస్తారట. బజె రెడ్డి అనబడే శ్రీ ఐ. కృష్ణారెడ్డి ప్రాజెక్టు ప్రధాన ప్రమోటరు.

శంకుస్థాపన సభలో ఎమ్మెల్యే విష్ణువర్ధన రెడ్డి, కళ్యాణి ఫిలింస ప్రసన్న రెడ్డి, పినాకిని గ్రామీణ బ్యాంకు డైరక్టర్ జె. మారయ్య కూడా పాల్గొన్నారు.

## మార్చికి చక్కెర

ఈ నెలలో జిల్లాలో చౌక డిపోలలో అమ్మడానికి వెయ్యి టన్నుల చక్కెర, 7 వేల 300 టన్నుల బియ్యం మంజూరైనాయని జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర తెల్పుతున్నారు. టౌన్‌లలో ఐదు కిలోలు, పల్లెల్లో రెండు కిలోల లెక్కన చక్కెర ఇస్తారు.

## లక్ష్మీపురం దొంగలు దొరికారు

నెల్లూరు లక్ష్మీపురంలో ఫిబ్రవరి 27 తేది మధ్యాహ్నం వెంకటేశ్వర్లు అనే పామూరు గ్రామస్థుడి ఇంటిలో నగలు దోచుకొని, అతడి భార్య శ్రీమతి సుభాషిణి (25) కళ్లు పొడిచి పారిపోయిన ఇద్దరు దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకొన్నారు.

టి. రమేష్ కుమార్ (23) డి. శ్రీధర్ అనే యువకులిద్దరూ సుభాషిణిని గమనిస్తూ, ఆమె ఒంటరిగా వున్న సమయం చూసి, మధ్యాహ్నం 11 గంటల సమయంలో ఇంటి తలుపు తట్టి, లోపల దూరి నగలు పెరుక్కొని, బీరువా తెరిపించడానికి ప్రయత్నించి, అలికిడికి జనం గుమి కూడడంతో ఆమె తమను గుర్తు పట్టకుండా రెండు కళ్లు పొడిచి, జనాన్ని భయపెట్టి స్కూటర్‌లో పారిపోయారు. ఆ రోజు వెంకటేశ్వర్లు ఇంట్లో డబ్బు పెట్టి వున్నాడన్న సమాచారం తెలుసుకొని వీరి దుర్మార్గానికి పాల్పడ్డారు. దోపిడి దొంగలిద్దరూ చదువుకున్న వారు; సుభాషిణి స్వగ్రామస్థులు. డిఎస్‌పి శ్రీ లక్ష్మిరెడ్డి చాకచక్యంగా చురుకుగా వ్యవహరించి వారిని వెంటనే పట్టివేయ గల్గారు. అలవాటు లేని దొంగలు కాబట్టి వారూ పోలీసుల వలలో నేరుగా పడిపోయారు.

## నెల్లూరు బజారు

మొలగొలుకులు

| | | |
|---|---|---|
| | 9672 పాతవి | 4000/- |
| | 9672 కొత్తవి | 3200/- |
| | 9674 పాతవి | 4200/- |
| | 9674 కొత్తవి | 3500/- |
| సున్నాలు | | 3200/- |
| 5656 | | 2700/- |

జమీన్‌రైతు

సంవత్సర చందా రూ. 100/-

అర్ధ సంవత్సర చందా రూ. 50/-

విడి ప్రతి రూ. 2.00


ఇండ్ల ప్లాట్లు అమ్మబడును

నెల్లూరు టౌన్ అయ్యప్పస్వామి దేవాలయం దక్షిణం, ప్రియదర్శిని స్కూల్ దగ్గర రెండు 33 1/3 అంకణాల ప్లాట్లు.

పడుగుపాడు రైల్వే స్టేషన్‌కు తూర్పు పెట్రోల్ బంక్ ప్రక్కన 60 అంకణాలు

నెల్లూరు టౌన్ రామలింగాపురం పోస్టాఫీసుకు వెనుక 26 అంకణాలు

ఇండ్ల స్థలాలు అమ్మబడును

వివరాలకు డాక్టర్ జె. చంద్రశేఖర్
జెవిసి బిల్డింగ్స్, రామలింగాపురం
నెల్లూరు -3. ఫోన్: 27816.

స్త్రీల టానిక్ లోధ్ర

బాధారహిత ఆరోగ్యమును స్త్రీలకు 90 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.

స్త్రీలకు కలుగు అకాల బహిష్టు, ముట్టుకుట్టు, బహుతురక్తం ఎక్కువ తక్కువగా పోవుట, నడుము నొప్పి, సంతానహీనత, గర్భకాలపు జబ్బులకు

ఉచిత వైద్య సలహా కొరకై ఈ ప్రక్క చిరునామాతో సంప్రదించండి




తయారుచేయువారు:

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు - 600 014.

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ - 1 - సికింద్రాబాద్



కాంగ్రెస్ పార్టీ రానున్న శాసన సభ ఎన్నికలలో టిక్కెట్ల పంపిణీకి అనుసరించ వలసిన సూత్రాలను అధ్యయనం రూపంలో క్రోడీకరించి ప్రధాని పివి నరసింహా రావుకు అందజేస్తున్న మాజీ ముఖ్యమంత్రి ఎస్. జనార్ధన రెడ్డి

## జనవాణి

(3 పేజీ కొరవ)

టి.వి.ఎస్. కళ్యాణ సదన్ ఎదురుగా వున్న మురుగు కాలువ పూడిక తీయను వీలులేని విధంగా బంకులతో నిండిపోయింది. నవాబుపేట టి.వి.ఎస్.ఎమ్. బాలికల పాఠశాల చుట్టూ బంకులే. వాటి ముందు అల్లరి పిల్లలు గుంపులుగా చేరి ఆడ పిల్లలను వేధిస్తున్నారు. ఈ దురాక్రమణదారులు సిమెంటుతో చక్కగా కట్టడాలు కట్టుకొంటుంటే వాటికివిద్యుత్‌శాఖ కనెక్షన్లు ఇచ్చి మరీ ప్రోత్సహిస్తుంది. ఈ దురాక్రమణలను అరికట్టే నాధుడే లేడా?

నెల్లూరు -ఎవిఎన్ మారుతీ ప్రసాద్

### సర్వోదయ కాలేజిని కాపాడే నాధుడే లేడా?

నెల్లూరు సర్వోదయ కాలేజి మేనేజిమెంట్‌లోని కలహాలు రావణ కాష్టంలా నిరంతరం రగులుతూ కాలేజిని భ్రష్టు పట్టిస్తున్నాయి. వీటి పుణ్యమా అని విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన లెక్చరర్లు యీ అగ్నికి ఆజ్యం చల్లుతూ పాఠాలు చెప్పకుండా హాయిగా వేలాది రూపాయలు జీతాలు పుచ్చుకుంటూ కోచింగ్ సెంటర్లలో కాలం వెళ్లబుచ్చుతున్నా అడిగే నాధుడే లేడు. విద్యార్థులు సైతం ఏదో ఒక గ్రూప్‌తో ప్రలోభపడి యదార్థాన్ని విస్మరిస్తున్నారు. కనీసం క్లాసులకు హాజరు కాలేదని విద్యార్థులను అడిగే ధైర్యం వుపాధ్యాయులకు లేదు. కొందరు దాతల వల్ల కాలేజి ఏర్పడింది మాత్రం నిజం. కాని నిర్వహణ బాధ్యత మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. అలాంటప్పుడు ప్రభుత్వ గ్రాంట్లు సక్రమంగా బోధనకు ఖర్చు అవుతున్నాయా? కాలేజిలో సక్రమంగా బోధన జరుగుతున్నదా? అన్నవిషయం పరిశీలిస్తే బాగుంటుంది. లక్షలాది రూపాయల నిధుల స్వాహా ఆరోపణలతో నిత్యం మేమంటే మేము పాలక వర్గమని తన్నుకొని తగలెట్టుకుంటున్న వారిని ప్రజా ప్రతినిధులైనా పరిధైన త్రోవలో పెట్టాలని మనవి.

నెల్లూరు -పి. వి. రమణయ్య

### జాయింట్ కలెక్టర్‌గారు ఈ దుస్థితి మార్చండి!

ప్రస్తుతం జిల్లాలోని రేషన్ షాపుల్లో ఇప్పుడిప్పుడే పరికోతల్లో కోసిన ధాన్యాన్ని రైసు మిల్లర్లు కొని వాటిని వెంటనే ఆడించి భారతీయ ఆహార సంస్థకు లెవీ ఇవ్వడం ద్వారా అవి ప్రజలకు సరఫరా చేరడం జరుగుతుంది. ఆహార సంస్థ వారు ఏరోజు కారోజు దించుకొన్న బియ్యాన్ని ఆరోజే సివిల్ సప్లయ్స్ శాఖ ద్వారా చౌక డిపోలకు సరఫరా చేస్తుంది. ఈ విధంగా సరఫరా చేసే బియ్యం కొత్తవి అవడం వల్లచాలా ఎక్కువ పరిమాణంలో తేమ కలిగి వుంటున్నాయి. వీటిని పేదలు కొని అన్నం వండుకోవడం, అది ముద్దలుగా మారడం జరుగుతుంది. అంతేగాక అజీర్తి, కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడ వెనువెంటనే వస్తున్నాయి. ఆహార సంస్థలో ప్రస్తుతం స్టాక్ వున్న పాతబియ్యం నాలుగు నెలలకు జిల్లాకు సరిపడా వస్తాయని సంస్థలోని అధికారులవల్లే బహిర్గత మవుతుంది. కానీ కొత్త బియ్యాన్ని సరఫరా చేయడంలో లాలూచీ ఏదో వున్నట్లు తోస్తోంది. ప్రజల ఆరోగ్య దృష్ట్యా జాయింట్ కలెక్టర్ ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి పాత బియ్యాన్ని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకొంటారని ఆశ.

కొడవలూరు -శె రఘురామయ్య

### మన నాయకుల తీరు

మన మాజీ ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారి, నాయకత్వాన గల కమిటీ రాజస్థాన్ ఢిల్లీలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఒక నివేదిక సమర్పించింది. ఆ రాష్ట్ర నాయకులు కొందరు తమ సమీప బంధువులకు, సహచరులకు వారు గెలవగలిగే అర్హత లేకున్నా పార్టీ టిక్కెట్లిప్పించినందు వల్లనే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి దెబ్బతిన్నదని నిర్ధారించింది. ఆ విషయాలను నివేదిక రూపంలో ప్రధాన మంత్రికి కూడాఅందజేసారు. మనవరకు, మనకు దగ్గర్లో జనార్ధనరెడ్డి గారు తన అనుచరులెంత అనామకులైనా, సీట్లింపించడం ఓడిపోవడం జరిగింది. చెప్పడం ఒక్కటే కాదు. చేతలు కూడా కావాలి మన కాంగ్రెస్ నాయకులకు. గమనించి సంయమనం పాటించి కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని మన నాయకులందరికీ మనవి.

నెల్లూరు -ఎం.ఆలి.

### సవరణ

25-2-94 జమీన్‌రైతు 2 వ పేజి నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘం గొప్ప తగ్గింపు 30% ప్రకటనలో 24-2-94 నుండి 31-3-94 వరకు అని సవరించుకోమని మనవి

- మేనేజరు


బడ్జెట్ ధరల పెంపు మమ్మల్ని మించి పోతున్నా, మీ స్వంత బడ్జెట్‌కు తగువైన రీతిలో ఇల్లు ఇవ్వాలన్న మా సంకల్పం ఇప్పటికీ సుదృఢంగానే వుంది. త్వరపడి సంప్రదిస్తే ఆ లాభం మీదే అవుతుంది!

మా మీద నమ్మకంతో మా నిర్మాణాల పై విశ్వాసంతో, మా నాణ్యతకు గుర్తింపుగా



ఇంత త్వరలో అంత పెద్ద సంఖ్యలో ఫ్లాట్స్ కొనుగోలుకు ముందుకు వచ్చిన వారందరికీ మా ధన్యవాదాలు

సౌకర్యాలెన్నో...

- 830 నుండి 935 చ.అ. విశాలమైనవి
- నిర్మాణంలో నాణ్యతకు తిరుగులేదు!
- బ్యాంకుల నుంచి హోంలోన్ సదుపాయం
- రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్స్

సుఖాలూ అన్నీ...

- చెప్పిన సమయానికి ఇల్లు స్వాధీనం
- లిఫ్ట్, పుష్కలంగా నీరు, మంచి గాలి
- వాస్తు ప్రకారం ఇల్లు అమరిక
- పార్కింగ్ స్థలం, భూకంపాల నుంచి రక్షణ.

విజయ సాయి అపార్ట్‌మెంట్స్
15/984, వెంకట్రామపురం, నెల్లూరు.

ప్లానింగ్, సూపర్‌విజన్ - శ్రీ భారత్ బిల్డర్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 29363

వివరాలకు - శ్రీ విజయ సాయి కన్‌స్ట్రక్షన్స్, సాయిబాబా కాంప్లెక్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 26712


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,